అలుపెరగని పోరాటయోధుడు జాతిపిత గాంధీజీ

కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. బుధవారం స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, భారత దేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, డీఆర్వో డా డి తిప్పేనాయక్‌లతో కలిసి నూలు దండ, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్, జేసీ, ట్రైనీ కలెక్టర్, డీఆర్వో ఇతర అధికారులు పూలమాలువేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కొనియాడారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కాకినాడ జిల్లాలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా జిల్లా వాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఏఎస్‌డబ్ల్యూసితో గ్రామ స్వచ్ఛతకు చర్యలు

విశాలాంధ్ర - ఆలమూరు : సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్క్(ఎస్డబ్ల్యూసి)ల ద్వారా గ్రామ స్వచ్ఛతకు చర్యలు చేపట్టామని సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సందిపూడిలో ఎస్డబ్ల్యూసి విభాగాన్ని కార్యదర్శి ఎస్ వీర్రాజు సమక్షంలో కూటమి శ్రేణులతో కలసి బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లెల్లో ఈ వేస్ట్ పార్కులు వినియోగంలోకి వస్తే పరి శుభ్రతకు బాటలు వేసిన వారమవుతామన్నారు. గ్రామస్తులు తమ నివాసాలలో వచ్చే చెత్తను తడి, పొడి విడివిడిగా పారిశుధ్య కార్మికులకు అందజేసి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోలేటి సంతోషి, నేతలు తోట వెంక టేశ్వర్లు, దొడ్డ సుబ్బారావు, నల్ల వెంకన్న, కాశీ విశ్వనాథం పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక, శారీరక ఆరోగ్యం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం ధ్యాన సాధన ద్వారానే ప్రతీ ఒక్కరూ మానసిక, శారీరక ఆరోగ్యం పొందుతారని ఉంద్రాజవరం బౌద ధమ్మ పీఠాధిపతి అనాలయోగి పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగర, ఖండ్రిక గ్రామంలో ఉయ్యాల జంపాల శైవ క్షేత్రంలో నూతనంగా నిర్మించిన కణ్వమహర్షి పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవ సభలో పాల్గొని అనాలయోగి ప్రసంగించారు. శాకాహారం భుజించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని సూచిం చారు. నేడు సమాజంలో జరుగుతున్న ఎన్నో అకృత్యాలకు మూలం మనస్సు నియంత్రణ లేకపోవడం అన్నారు. ముందుగా అంగర అసిరాంభ ఆలయం వద్ద నిండి ఉయ్యాల జంపాల శైవ క్షేత్రం వద్ద గల పిరమిడ్ ధ్యాన మందిరం వరకూ వందలాదిగా ధ్యాన సాధకులు ర్యాలీగా చేరుకున్నారు. పిరమిడ్ ధ్యాన మందిరం వద్ద నెలకొల్పిన బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన పిరమిడ్ సాధకులకు భోజన వసతి కల్పించారు. నల్లమిల్లి అన్నపూర్ణ విజయ భాస్కర రెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ గణేష్, పిరమిడ్ కమిటి వైస్ ప్రెసిడెంట్ వల్లూరి వీర వెంకట సత్యనారాయణ చౌదరి, అంగర, పడమర కండ్రిక సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, తిరునాతి ఆది లక్ష్మి వెంకటేశ్వర రావు వందలాదిగా తరలివచ్చిన ధ్యాన అభ్యాసుకులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా

విశాలాంధ్ర - గండేపల్లి : యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యములో ప్రారంభించిన "స్వచ్ఛతా హీ సేవా 2024" కార్యక్రమములో భాగంగా స్వచ్ఛ సాగర, సురక్షిత్ సాగర్/క్లీన్ కోస్ట్ సేఫ్ సీ "కాంపెయిన్‌లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు కాకినాడలో గల ఎన్టీఆర్ బీచ్ సాగరతీరంలో గల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, పరిసరాలు శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అందరు కాకినాడ సమీపంలో సాగరతీరంలో గల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డ్‌కు పంపించినట్లు జెఎన్‌టియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాం బాబు, పరిణయశ్రీ, ప్రశాంతి, విద్యార్థులు, జాతీయ సేవ పథకం వాలంటీర్స్ పాల్గొన్నారు.

పవన్‌కు మద్దతుగా జనసేన ర్యాలీ

విశాలాంధ్ర - ఆలమూరు : ఏపీ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రక్షాళన దీక్షకు మద్దతుగా మండలంలోని చెముడులంక గ్రామంలో జనసేన శ్రేణులు బుధవారం భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల వెంకన్న దర్శనంతో దీక్ష పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వర రావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యులు భాస్కరరావు, మండలధ్యక్షుడు సూరపురెడ్డిసత్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమవరంలో ఉపవాస దీక్షలు, భజనలు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : మండలంలోని సోమవరం గ్రామంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం ఉప వాస దీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన లడ్డు అపవిత్రానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత, పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఆయన చేస్తున్న దీక్ష ఆఖరి రోజుకు మద్దతుగా సోమవరం గ్రామంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రమేష్ ఉపవాస చేపట్టారు. అలాగే భవానీ భక్తులు లలితా పారాయణం, భజనలు చేశారు. ఈ సందర్భంగా 200 విష్ణు సహస్ర నామ పుస్తకాలను రమేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామవరం ఎంపిటిసి దొడ్డా శ్రీను, బిజెపి మండల అధ్యక్షులు ఎడాలి రాంబాబు, జనసేన పార్టీ నాయకులు ఉలిసే ఐరాజ్, మొగలి గంగాధర్, రాయుడు, శ్రీను, గోకేడ ప్రసాద్, పాలెం బాబీ, రేపూరి శ్రీనివాస్, బచ్చల రాజు, పబ్బి రెడ్డి మణికంఠ, నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి స్టూల్స్ బహూకరణ

విశాలాంధ్ర - ముమ్మిడివరం, ఐ పోలవరం : నిత్య కల్యాణం పచ్చతో రణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వరస్వామి వారి ఆలయానికి ఒక భక్తుడు స్టూల్స్ బుధవారం బహూకరించారు. ముమ్మిడివరం గ్రామానికి చెం దిన దేవత వీర వెంకట సత్యనారాయణ సాయినాథ దంపతులు 25 స్టూల్స్ వితరణ చేశారు. ప్రతి రోజు స్వామి వారి కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తూ ఉంటారు అందులో వృద్ధులు కూడా ఉంటారు సుమారు 3 గంటల పాటు కల్యాణం జరిగే సమయంలో కల్యాణంలో వృద్ధ భక్తులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్టూల్స్ అందజేసినట్లు దాత తెలి పారు. అలాగే ఆలయంలో జరిగే కార్యక్రమాలకు భక్తులకు ఉపయుక్తంగా ఉంటుం దని తెలిపారు. కార్యక్రమం లో అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, గోకవరపు పెదబాబు, వెంకట్రాజు ఉన్నారు. ఈ సందర్భంగా దాతను ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వా హణాధికారి మాచిరాజు లక్ష్మీ నారాయణ అభినందించారు.

గాంధీజీ సిద్ధాంతాలను పాటించాలి : ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - జగ్గంపేట : గాంధీజీ సిద్ధాంతాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలుపు నిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధ వారం నియోజకవర్గ టిడిపి కార్యాల యంలోనూ, ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలోనూ ఘనంగా నిర్వహించారు. తొలుతగా పార్టీ కార్యాలయంలో గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలవేసి నివళులర్పించారు. అనంతరం ఆర్య వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని గాంధీజీ, పొట్టి శ్రీరా ములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం సంఘం అధ్యక్షు లు కొత్త కొండ బాబు అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గాంధీజీ సత్యం అహింస ఆయుధాలుగా చేసిన పోరాటంతో స్వాతంత్రం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వేముల కొండ జోగారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై రఘునాథరావు, అరవైశ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ఎజెండా : ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : గ్రామాల అభివృద్ధే నా ఎజెండా అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లి గ్రామంలో గ్రామస్తులు కూటమినాయకుల ఆధ్వర్యంలో సత్యానందరావుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ విజయోత్సవ ర్యాలీనీ, ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని ప్రజలు అందించారని తెలిపారు. తనపై అభిమానంతో పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నార్కెడిమిల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వివరించారు. నాపై ఇంత అభిమానం చూపిన నార్కెడి మిల్లి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమం లో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కరు టూరి నరసింహారావు వాడపల్లి మాజీ దేవస్థానం చైర్మన్, కుడప కృష్ణమూర్తి, తోటకూర సుబ్బరాజు, యం వీర వెంకట సత్యనారాయణ, సంజీవ్‌కుమార్, తుమి గణేష్, పాల పల్లయ్య, పిట్టా సత్తి బాబు, డి బుజ్జి బాబు, నాగేశ్వరరావు జనసేన వైస్ ప్రెసిడెంట్, ఆదిబాబు, నల్లి నంది య్య, పాలనాగే శ్వరరావు గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : గాంధీ జయంతి పురస్కరించుకుని మండలంలోని అన్ని కార్యాలయాల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, ఎంపీడీవో వెంకట్ రామన్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శివ నాగబాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మురారి గ్రామంలో ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు, గ్రామస్తులు గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ మాట్లాడుతూ మనం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి ముఖ్య కారకులు జాతిపిత మహాత్మా గాంధీ అని అటువంటి నాయకులను స్మరించుకోవడం మన బాధ్యతని వసంత్ అన్నారు. ఈ వేడుకలలో మండల పరిషత్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బొబ్బర్లంకలో స్వచ్ఛతాహీ సేవా

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బొబ్బర్లంక గ్రామములో ఎంపీడీఓ నాతి బుజ్జి, గ్రామ సర్పంచ్ నరాలశెట్టి సుబ్బలక్ష్మి, ఉప-సర్పంచ్ సల్లపూడి విజయ గౌరీ, నరాలశెట్టి వెంకన్న, గ్రామ నాయకులు, జల్లి కామేశ్వరరావు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేసారు. లొల్ల, రాజవరం మరియు ఉచ్చిలి గ్రామాల సర్పంచులు ఎస్‌డబ్ల్యుపిసి షెడ్స్ ప్రారంభిరిచారు. తడిచెత్త, పొడిచెత్త ప్రతి కుటుంబము నుంచి ప్రతీ రోజు సేకరించి గ్రామాలను పరిశుభ్ర గ్రామములుగా తీర్చిదిద్దాలని ఆయా గ్రామ సర్పంచులు తెలియజేసారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమములో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామ సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి, హనుమ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారుకు ఘనసన్మానం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని నార్కెడిమిల్లి గ్రామంలో జరిగిన బం డారు సత్యానంద రావు ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మొట్ట మొదటి సారిగా నార్కెడిమిల్లి గ్రామా నికి రావడంతో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు ఎమ్మెల్యే బండారు సత్యానంద రావుని పూలమాల, సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుసూరి నరసింహారావు, పాల వెంకట్రావు, తెలుగు దేశం, జనసెన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కరపలో గ్రామ సభ

విశాలాంధ్ర - కరప : కరప గ్రామంలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డులో గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించినట్టు పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీవో అప్పారావు, ఎంపీపీ శ్రీలక్ష్మి జడ్పిటిసి సుబ్బారావు, పాల్గొని స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సాలువ కప్పి సన్మానించారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా వివోలు, తదితరు సిబ్బంది పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అపరిశుభ్రంగా వున్న ప్రదేశాలను శుభ్రపరిచే విధంగా అందరూ కృషి చేయాలని ఎంపీడీవో అప్పారావు కోరారు.

గ్రామ సభలో సమస్యలపై గళం

విశాలాంధ్ర - రాజోలు : మండలంలో శివకోడు, రాజో లు, సోంపల్లి గ్రామ పంచా యతీ కార్యాలయాల వద్ద బుధ వారం గ్రామ సభలు నిర్వహించారు. శివకోడు గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నక్కారామారావు అధ్యక్షతన గ్రామ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలు పలు సమస్యలపై గళమెత్తారు. ముఖ్యంగా స్థానిక చిన్నయ్య కాలనీలో రహదారి అధ్వానంగా మారిందని, తాగునీరు సక్రమంగా రావడం లేదని మహిళలు వాపోయారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరి స్తామని సర్పంచ్ అన్నారు. రాజోలు, సోంపల్లి గ్రామాలలో జరిగిన సభలో గ్రామానికి కావాల్సిన అవసరాలను గ్రామ ప్రజల ద్వారా అడిగి తెలుసుకు న్నారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ప్రసాద్, సర్పంచ్‌లు కట్టా శ్రీనివాసరావు, రేవు జ్యోతి, కార్యదర్శులు బి కోటయ్య, రెహమాన్, గణపతి పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని తాడిపూడి గ్రామ శివారున పేకాట ఆడుతున్నారని ఆత్రేయపురం పోలీసు స్టేషన్‌కి సమాచారం రావడంతో ఎస్ రాము ఎస్సై తన స్టేషన్ సిబ్బందితో పేకాట ఆడుతున్న శిబిరంపై మెరుపు దాడి చేయగా పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 5200 రూపాయలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ రాము తెలిపారు.

బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - కొత్తపేట : జాతిపిత బాపూజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోరుకున్న మహనీయుడు గాంధీజీ అని దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని తెలిపిన జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. అహింసే ఆయుధంగా పోరాడి సాధించిన స్వాతంత్ర్యమే నేడు మనం అనుభవిస్తున్న జీవితం అని అన్నారు. అలాంటి మహనీయుడు కన్న కలలను సాకారం చేసేందుకు ఇటీవలే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వినూత్న నిర్ణయం తీసుకుని ఒకేరోజు 16 వేలకు పైగా గ్రామ సభలు ఏర్పాటు చేసి రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. గాంధీ జీవితం మనందరికీ ఆదర్శం గాంధీ ఆశయాలను సాకారం చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లి తాత, బండారు వీరబాబు, చీకట్ల అబ్బు, పప్పుల బుజ్జి, బడుగు సాదుబాబు, కట్టా శ్రీను, శ్రీకాకుళపు భీమేశ్వరరావు, బంగారం, గాది శ్రీను, బండారు లోకేష్, తమన సాయి ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

జిబిఆర్ కళాశాలలో గ్రీన్ పాత్

విశాలాంధ్ర - పెదపూడి, అనపర్తి : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా అనపర్తి జిబిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుభ్రం చేశారు. బుధవారం ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ప్రిన్సిపల్ ఎన్ పెద అబ్బాయి రెడ్డి, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రీన్ పాత్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణలో ఉన్న ప్లాస్టిక్, పాలిథిన్ కవర్స్, ఇతర వ్యర్థ పదార్థాలు తీసివేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఆర్ఎల్ స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సిహెచ్ ఆనందరావు, పి వెంకటేశ్వరరావు, కె రామకృష్ణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు

వరదబాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెదపూడి : రంగంపేట వెల్డింగ్ షాప్, బైక్ మెకానిక్ వర్కర్స్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం రామవరంలో బుధవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి రూ.5,700 సిఎం రిలీఫ్ ఫండ్ నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా వెల్డింగ్ షాప్, బైక్ మెకానిక్ వర్కర్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందించారు.

నేటి నుంచి శ్రీపీఠంలో మహాశక్తి యాగం పూజలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ శ్రీపీఠంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మహాశక్తి యాగం అనే భారీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు శ్రీపీఠం స్వామి పరిపూర్ణానంద సరస్వతి తెలిపారు బుధవారం శ్రీ పీఠంలో ఆయన విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద సరస్వతి మాట్లాడుతూ దసరా నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి భారీ ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు అమ్మవారికి వివిధ అవతారాల్లో పూజలు నేస్తం నిర్వహిస్తామని ఆ పూజలకు సుమారు 35 వేల నుండి 40వేల వరకు మహిళా భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పా ట్లు సిద్ధం చేశామని దీనికి పోలీసు, రెవెన్యూ వర్గాలు సహకరించాలని కోరామ న్నారు. యాగాలను గురువారం నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తామని స్వామి చెప్పారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కిట్స్ కళాశాల చైర్మన్ బి శ్రీనివాస్ సూచించారు. పెద్దాపురం మండలం దివిలి గ్రామంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో వసతులు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సృజన్, కళాశాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెనిబాబు , కళాశాల అకాడమిక్ డిన్ సర్వ రమేశ్వరావు, బ్రాంచుల విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన పార్టీ నగర అధ్యక్షుడు కూటమి నాయకులు తోట సుధీర్ ముందుగా తన కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం, గాంధీనగర్ కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని మన కాకినాడ నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఆయన నడయాడిన ప్రాంతాలు చాలా ఉన్నాయని వాటిలో గాంధీనగర్ ప్రాంతం ఒకటని గుర్తు చేశారు. గొప్ప వ్యక్తుల చరిత్ర రభోయే తరాలవారికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తలాటం సత్య, ఆకుల శ్రీనివాస్, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, జొన్నాడ వెంకటరమణ,మెంటారావు, సూరిబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S 42/2023

Between:

కొవ్వూరి ఆదిలక్ష్మి ..... అప్పిలెంట్స్

మరియు

సత్తి కృష్ణరెడ్డి .....రెస్పాండెంట్

సత్తి కృష్ణ రెడ్డి S/o చంద్రరెడ్డి, D.No. 1-2, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం ది. 25-10-2024వ తేదిన శ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గానీ, మీ ప్లీడర్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను.

వాయిదా తేది : 25-10-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ సందెపు చిన వెంకటేశ్వరరావు
శ్రీ కుంచే శ్రీనివాసరావు
అడ్వకేట్స్, అమలాపురం
సెల్ : 9885464893

విశాలాంధ్ర

నూతన ఆసుపత్రిలో సేవలు ప్రారంభం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జగ్గంపేట : ఈ నెలలోనే నూతన ఆసుపత్రిలో సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బుధవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ మానవ సేవ ఉండాలని గాంధీజీ కోరుకున్నారో అటువంటి మానవ సేవ చేసే ఆసుపత్రిని సందర్శించి నూతన ప్రభుత్వంలో కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. జెడ్ రాగంపేట వద్ద నూతనంగా నిర్మించిన ఆసుపత్రికి కొన్ని పనులు మిగిలి ఉన్నాయని కాంట్రాక్టర్ చెప్పామన్నారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తీ చేసి ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. తదుపరి నూతన కమిటీ మెంబర్లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాండ్రంకి రాంబాబు, బొడ్డేటి సుమన్, మానేపల్లి బంగార్రాజు, తదితర టీడీపీ నాయకులు, ఆసుపత్రి ప్రధాన వైద్యులు ప్రణీత్‌వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి

- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

విశాలాంధ్ర - రాజానగరం : రానున్న 2027 గోదావరి నది పుష్కరాల్లో భక్తులకు ఎటువంటి అవరోధాలు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టిసారించామని రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. మండలంలోని జిఎస్ఎల్ విద్యాసంస్థల్లో బుదవారం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన ఎంపీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా కలెక్టర్ ,జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని మరో సారి కమిటీ ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామని చెప్పారు.దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీలు, రాజమహేంద్రవరం పరిశీరల ప్రాంతాలు వారు ఇబ్బందులు పడకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

సెపక్‌తక్రా పోటీలకు రామన్నపాలెం విద్యార్థి

విశాలాంధ్ర-దేవరపల్లి: నాగాలాండ్‌లో జరిగే జాతీయ అండర్ 19 ఎస్ జి ఎఫ్ సెపక్ తక్రా పోటీలకు దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడాకారిణి షేక్ మనీషా బేగం ఎంపికై పల్నాడులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించినట్లు రావులపాలెం హై స్కూల్ హెచ్ఎం రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా మనీషా బేగంకు శిక్షణ ఇచ్చిన పిడి తలారి సరస్వతికి ఆయన అభినందనలు తెలిపారు

మహాత్మ గాంధీ నేటి తరం యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర-దేవరపల్లి: మహాత్మ గాంధీ స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి అన్నార దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ అహింస మార్గంలో కృషి చేశారన్నారు. ఏఐసిసి సభ్యురాలు అమర్ జాహా బేగంమాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస మార్గాన్ని యువత ఆచరించాలని ఆమె సూచించారు ఆమె అన్నారు ఈ సందర్భంగా మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకర శ్రీహరిబాబు గ్రామస్తుల సహకారంతో మహాత్మ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు అమర్ జాహ బేగం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్ డాక్టర్ వడియార్ వెలగా రామకృష్ణ కాకర్ల హరిబాబు ఎం శారద పగడాల సత్యనారాయణ పిట్ట రామారావు దాసరి కుటుంబరావు చాపల వెంకటేశ్వరావు గుత్తికొండ సూరిబాబు సర్పంచ్ వంత నాగమణి సొసైటీ మాజీ అధ్యక్షులు కే రామకృష్ణ టిడిపి క్యాం కమిటీ అధ్యక్షులు కంటిపూడి సుబ్బారావు జనసేన పార్టీ నాయకులు సుంకర సత్యనారాయణ గన్నిన రామానాయుడు ఎం ఫ్రాన్సిస్ పాట్నాల శ్రీనివాస్ అబ్దుల్ షరీఫ్ మరపట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవానికి తీసుకురావటానికి నాయకులు కార్యకర్తలు శ్రమిస్తూగా కృషి చేయాలని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు దేవరపల్లి మండలం దుద్దుకూరులో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొని ఉందని, 2029లో రాహుల్ గాంధీ దేశానికి ప్రధాన అవుతారని అదేవిధంగా రాష్ట్రంలో వైయస్ షర్మిలారెడ్డి ముఖ్యమంత్రి కావటానికి నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త నాయకులు 20 29 నాటికి సన్నద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఏఐసీసీ సభ్యురాలు అమర్ జోహాబేగం మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడి యాత్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉత్సాహం నింపిందని ఆమె అన్నారు భవిష్య త్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని ఆమె అన్నారు . మాజీ డిసిసి ఎండి రఫీ మార్టిన్ లూథర్ లు మాట్లాడుతూ అభివృద్ధికి గట్టి పునాది వేసింది కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు ప్రస్తుత కాంగ్రెస్ ఏతర నేతలు కాంగ్రెస్ పార్టీని గాంధీ కుటుం బాలను విమర్శించడం మంచి పద్ధతి కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలగా రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్ల శ్రీ హరిబాబు డాక్టర్ వడయార్ ఎం శారద ఎం ఫ్రాన్సిస్ కుటుంబరావు పిట్ట రామారావు , వెంకటేశ్వరావు పాకా చిన్నబ్బాయి గుత్తికొండ సూరిబాబు శ్రీను , రామానాయుడు పాట్నాల శ్రీనివాస్ అబ్దుల్ షరీఫ్ పాల్గొన్నారు

సజావుగా గ్రామసభలు

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామా లలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రజా ప్రయోగ కార్యక్రమాలకు తీర్మానాలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జాతీయ ఉపాధి హామీ కి సంబంధించి పనులు గుర్తింపు, పనులు కల్పించుట కు యాక్షన్ ప్లాన్ తయారు చేయుట తదితర అంశాలు చర్చించారు. అన్ని గ్రామాల్లోనూ గ్రామసభలు సజావుగానే పూర్తయ్యాయి. సూర్యారావు పాలెం లో సర్పంచ్ మెండే లలిత కుమారి అధ్యక్షతన నిర్వహించగా, తాడిపర్రులో కరుటూరి నరేంద్రబాబు నిర్వహించారు. దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో గ్రామానికి చెందిన కూటమి పార్టీల నాయకులు, సర్పంచ్, కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మధ్య కొంచెం సేపు వాడి వేడి సమావేశం జరిగింది. గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై ప్రశ్నించారు. అనంతరం ఇరువురు నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలలో సూర్యారావు పాలెం ఉపసర్పంచ్ నందిన శ్రీనివాస్, తదితర నాయకులు, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహాత్ముల ఆశయాలను ఆచరించాలి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : మహాత్ముల జన్మదినాన్ని పురస్కరించుకుని వారి ఆశయాలను మనం కూడా ఆచరణ లో చూపడమే వారికీ అందించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం , స్వచ్ఛ భారత్ సాధన కోసం గాంధీజీ కలలు కన్నారన్నారు. మహాత్ముల ఆశయాలను అనుసరించి వాటిని ఆచరణలో చూపడం ద్వారా వారికి నిజమైన నివాళి అందిద్దాం అన్నారు. మన వంతు కర్తవ్యంగా పరిసరాల పరిశుభ్రతపై వ్యక్తిగత దృష్టి సారించాలన్నారు. ఎవరికివారు పరిశుభ్రంగా ఉంటూ వాటిని అలవాటుగా మార్చుకోవాలని, జీవితంలో శుభ్రత ఒక భాగం కావాలన్నారు.అర్హత కలిగిన వారికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అందచెయ్యటం కూడా వారీ ఆశయాలు ఆకాంక్షలకు పాటించిన వారమోతామని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, గాంధీ జీవితం కోసం తెలుసుకొని భావితరాలకు అందించే బాధ్యతను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి జీవిత చరిత్ర ఎంతో ఆదర్శప్రాయంతో కూడుకున్నదని వాటి నుంచి స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఇతర జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకు 'సుప్రీం'కు సిఫార్సు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ప్రత్యేక మహిళా కారాగారము ఒక సబర్మతీ ఆశ్రమాన్ని తలపిస్తుందని ఇక్కడ ఉన్న వారు చాలా ఆరోగ్యముగా ఆనందముగా ఉన్నారని, జైలు సూపరింటెండెంట్ మరియు సిబ్బంది ఖైదీ లను చాలా బాగా చూసుకుంటూ వారిలో పరివర్తన తీసుకు వచ్చే దిశగా పనిచేస్తున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత పేర్కొన్నారు. గాంధీ జయంతిని సంద ర్భంగా బుధవారం రాజమహేంద్రవరం ప్రత్యేక మహిళా కారాగారం నందు ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా గౌరవనీయులైన జిల్లా జడ్జి శ్రీమతి గంధం సునీత ముఖ్య అతిధిగా పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి వేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధులుగా సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కె. ప్రకాష్ బాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్, విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ విజయ కుమారి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్. డా. లక్ష్మి సూర్య ప్రభ, ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్స్ డా. వర్దిని, డా. భవాని పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా జడ్జి గంధం సునీత ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక మహిళా కారా గారము ఒక సబర్మతీ ఆశ్రమాన్ని తలపిస్తుందని ఇక్కడ ఉన్న వారు చాలా ఆరోగ్య ముగా ఆనందముగా ఉన్నారని, జైలు సూపరింటెం డెంట్, సిబ్బంది ఖైదీలను చాలా బాగా చూసు కుంటూ వారిలో పరివర్తన తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారన్నారు. ఖైదీల సమస్యలు వారి కేసు వివరములు తెలుసుకొని వారికి తగు న్యా యం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఖైదీలచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడినవి. ఖైదీల సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆటపాటలలో గెలుపొందిన ఖైదీలకు ముఖ్య అతిధులు బహుమతులు అందచేశారు. పిల్ల లకు బొమ్మలు, బట్టలు, పుస్తకాలు, రంగుల పెన్సి ల్స్(క్రేయాన్స్) పంచిపెట్టినారు. ఈ కార్యక్రమములో జైలు సూపరింటెండెంట్ సిహెచ్. వసంత కుమారి, జైలర్ కుమారి పి.పావని, వి. ఇందిరా భారతి రాయ్, అధికారులు, సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో విజేతగా పెరవలి విద్యార్థి

విశాలాంధ్ర - పెరవలి : స్వర్ణాంధ్ర 2047 అంశం మీద ప్రభుత్వం జిల్లా స్థాయిలో ప్రభుత్వ ప్రయివేటు స్కూల్ విద్యార్థులకు రాజమండ్రి యస్ కే వి టి హైస్కూల్‌లో గత నెల 30వ తేదీ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో పెరవలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని జక్కంశెట్టి భవ్య సింధు శ్రీ ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఉన్నత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన సింధు శ్రీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంపీడీవో రమేష్, సర్పంచ్ గంగోలు సీతమ్మజోసెఫ్, ఎంపీటీసీ రాపాక ప్రమీల,పలు పార్టీలకు చెందిన నాయకులు వీరవల్లి శ్రీను మానికిరెడ్డి మురళీకృష్ణ, సలాది శ్రీహరి, మారిశెట్టి రాంబాబు, బొడ్డు రామాంజనేయులు,సురేష్, ఉప్పలపాటి సతీష్, పంపాన ప్రసాద్, కొలనువాడ శ్రీనురాజు గ్రామ పెద్దలు ఆమెను అభినందించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కొవ్వూరు : సత్యము అహింస మార్గాలను ఆయుధాలుగా చేసుకొని ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దిపాటి సత్యనారాయణ అన్నారు. అక్టోబర్ రెండవ తేదీ బుధ వారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కొవ్వూరు పట్టణం లోని మెయిన్ రోడ్డు నందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్ లో చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు, పాలెం పాటి చినబాబు, యనమదల సుబ్రహ్మణ్యం, పెనుమాక జయరాజు, కలగర వెంకట్రావు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- గంజాయి కేసులో ఆరుగురు అరెస్టు
- ఇన్‌స్పెక్టర్ ప్రసన్న వీరయ్య గౌడ్

విశాలాంధ్ర - రాజానగరం : మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని,గంజాయి విక్రయించిన, తాగిన కఠిన చర్యలు తప్పవనీ రాజానగరం ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను బుదవారం విడుదల చేశారు.దీనిలో భాగంగా సీఐ వీరయ్య గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం మండలం లోని చక్రద్వారబంధం గ్రామంలోని చంద్రిక అవంతిక అపార్ట్మెంట్స్‌లో కొంతమంది యువకులు గంజాయి అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం పై రాజానగరం పోలీసులు,డిప్యూటీ తహశీల్దార్, విఆర్వోలు సంయుక్తం గా కలిసి యమున బ్లాక్ నందు మూడవ ఫ్లోర్లో గల రూమ్ నెంబర్ 803లో రైడ్ చేయగా అక్కడ మిట్టని సాయి కుమార్, కట్టమురి యశ్వంత్ వీర నాగ సూర్య శ్రీ సత్య సాయి మరియు దుర్గాడ పండు అలియాస్ మహేష్ వీరు ముగ్గురు కలిసి రూమ్ అద్దెకు తీసుకుని గంజాయి తాగే అలవాటు ఉన్న యువకులను ఆ రూం కి పిలిచి వారికి గంజాయి అమ్మి అక్కడే గంజాయి తాగే వరకు ఉండేలా చేస్తున్నారన్నారు. అలా వారి దగ్గరకు దొమ్మేటి జగదీష్, కొవ్వూరి మోహన్ వినయ్ కుమార్ రెడ్డి మరియు కట్ట దుర్గ సాయి చరణ్ ముగ్గురు తరచూ వచ్చి గంజాయి తాగుతూనట్లు గుర్తించారన్నారు. దీంతో మిట్టని సాయి కుమార్, కట్టమురి యశ్వంత్ వీర నాగ సూర్య శ్రీ సత్య సాయి మరియు దుర్గాడ పండు అలియాస్ మహేష్ లను కోర్టు కు తరలించడం జరిగిందన్నారు. గంజాయి తాగుతున్న ముగ్గురిని వారి తల్లిదండ్రులు పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మహాత్మ ఆశయ సాధనలో భాగంగా స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ పిలుపు ఇచ్చారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి నీ పురస్కరించుకుని చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణ దశలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలన్నారు. మహాత్మా గాంధీ స్వచ్ఛభారత్ సంకల్పం కోసం కృషీ చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుని ఇకపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకాన్ని వినియోగించ కుండా ఎవరికి వారు స్వీయ నియంత్రణా విధానం ఆచరణ సాధ్యం చేసి చూపాలని కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ కార్యాలయం, ప్రాంగణం లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఇతర కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కానూరు పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర - పెరవలి : స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా కానూరు హైస్కూల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారిని బుధవారం ఘనంగా సన్మానించారు. కానూరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి కానూరు హైస్కూల్‌ను స్వచ్ఛంగా ఉంచడంలో కీలక పాత్ర వహిస్తున్న పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనపర్తి నరసింహమూర్తి, స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ మెల్లిమీ శ్యాంసుందర్, హై స్కూల్ కోఆప్షన్ నెంబర్ వెన్నపు సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలోవిద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

చలో కాకినాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నిడదవోలు: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 12 న కాకినాడలో జరగబోయే "చలో కాకినాడ "కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మహాసేన జాతీయ అధ్యక్షులు సరిపల్లె రాజేష్ పిలుపునిచ్చారు. వర్గీకరణ పేరుతో ఎస్సీలను విభజిస్తున్న సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ నిర్వహించ తలపెట్టిన చలో కాకినాడకు మాల సోదరులకు ఆహ్వానం అందించడానికి రాజేష్ మహాసేన నిడదవోలు మండలం తాడిమళ్ళ విచ్చేశారు. చలో కాకినాడ పోస్టర్ను విడుదల చేశారు.నియోజకవర్గ కన్వీనర్ డి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్ఎల్ వైద్యసేవలు ఆదర్శప్రాయం

- అత్యవసర విభాగం, జనరల్ వార్డులు ప్రారంభం
- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత ప్రపంచంలో వివిధ రంగాల్లో కొంతమంది డబ్బే ప్రధానంగా వ్యవహరిస్తుంటే అందుకు భిన్నంగా జీఎస్ఎల్ వైద్య,విద్యా సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రిలో నూతనంగా నెలకొల్పిన అత్యవసర విభాగాన్ని ఎంపి బుధవారం ప్రారంభించారు.అలాగే డిజిటల్ లాప్రోస్కోపిక్ సర్జికల్ యూనిట్ను మరో ముఖ్యఅతిథి మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వర రావు,జనరల్ వార్డులను రాజానగరం, రాజమహేంద్రవ రం రూరల్, అర్బన్, అనపర్తి ఎమ్మెల్యేలు"బత్తుల బలరామ కృష్ణ, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎస్ఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ జీఎస్ఎల్ పేరిట 38 ఏళ్ల క్రితం రాజమహేంద్రవరంలో చిన్న సంస్థగా ఆవిర్భవించి నేడు ఉన్నత ప్రమాణాలు, అత్యాధునిక సౌకర్యాలతో నామమాత్రపు ఫీజులతో వైద్య సేవలం దించడంపై హర్షం వ్యక్తం చేశారు. సంపాదిం చిన దానిలో ఎంతోకొంత పేదలకు ఖర్చు చెయ్యాలని సినిమాలో మహేష్ బాబు అన్నారని, అయితే గన్ని భాస్కరరావు చూస్తే అది నిజమేనని అనిపిస్తుందని తమదైన శైలిలో చెప్పారు.అలాగే గన్ని భాస్కరరావు అందిస్తున్న సేవలపై ఎమ్మెల్యేలు ప్రసంగించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులు, ప్రముఖులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత మహాత్మాగాంధీ. జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ గన్ని భాస్కరరావుకు పుట్టిన రోజులు శుభాకాంక్షలు తెలిపారు.దీనిలో భాగంగా జీఎస్ఎల్ విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ చేతుల మీదుగా జ్ఞాపికలు, పుష్ప గుచ్చాలు అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గన్ని కాశింబి, ఏపీ అధికారభాషా సంఘం అధ్యక్షులు పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టివిఎస్సీ మూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ గురునాథ్, వైద్యులు,వివిధ శాఖల అధిపతులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

అహింసే ఆయుధంగా నడిచిన జాతిపిత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంగ్లేయుల పాలననుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముడు, , అహింస ఆయుధంగా సత్య మార్గాన నడిచిన జాతిపిత మహాత్మా గాంధీ అని వారి జయంతి వేడుకలను నిర్వహించుకోవడం మన బాధ్యతలని వ్యవసాయ కళాశాల డీన్ డా. డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం స్థానిక రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ, మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహాత్మా గాంధీ అందించిన స్ఫూర్తితో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలో పాల్గొని మన పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం అన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు, కళాశాల, పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు, మానవ హారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో బోధన , బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమాల్ని జాతీయ సేవా పథకం క్రింద పోగ్రామ్ అధికారులు డా.పి.ఉమామహేశ్వరి,డా. సిహెచ్ సునీత తదితరులు పాల్గొన్నారు

ఫ్రీ ఫ్లెక్స్ సిటీ 'అమలు చేయండి ... లేదంటే 'రద్దు చేయండి'

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో భానుగుడి నుండి కలెక్టరేట్ టు టౌన్ నుండి జగన్నాధపురం వన్ టౌన్ నుండి సినిమారోడ్ మీదుగా కలెక్టరేట్ బంగ్లా వరకు ఫ్రీ ఫ్లెక్స్ రోడ్‌గా జిల్లా కలెక్టర్ ఆదేశించి మూడు నెలలు అవుతున్నా విచ్చల విడిగా వెలుస్తున్నాయని మెయిన్ రోడ్ పొడవునా క్రాస్ రోడ్స్ వద్ద బ్యానర్లు స్తంభాలకు ఎడమ వైపున తోకలు కట్టి విచ్చల విడిగా కలెక్టర్ ఉత్తర్వులు ఉల్లంఘన చేస్తున్నారని పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సిటీ ప్లానింగ్ విభాగం తీవ్ర నిర్లక్ష్యం వలన ఈ దుస్థితి వుందన్నారు. తాజాగా శిథిల బ్రిడ్జీల పై బాల త్రిపుర సుందరి ఆలయ దేవాదాయ శాఖ ఇష్టారాజ్యంగా ఫ్లెక్స్ బోర్డులు స్తంభాలకు కట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. దేవాలయాలను రాజకీయ ప్రచారం చేయడం తగదన్నారు. అమ్మవారి విగ్రహానికి పైన సిఎం, డిప్యూటీ సిఎం ఫోటోలు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారన్నారు. నగరంలో ఎక్కడ ఈ ఫ్లెక్స్ వున్నా తొలగించాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఫ్లెక్స్ ఫ్రీ సిటీ అమలు చేయాలన్నారు. లేకుంటే ఉత్తర్వులు రద్దు చేయాలన్నారు. లేదంటే అక్టోబర్ 3న జిల్లా కలెక్టరేట్ వద్ద 24గంటలు నిలబడి నిరసన దీక్ష చేయడం జరుగుతుందని పాత్రికేయులకు ఒక ప్రకటనలో రమణ రాజు తెలియజేసారు. జిల్లా అధికారి ఆదేశాలను దేవాదాయ శాఖ కార్పొరేషన్ పట్టించుకోకపోతే ఇంకెవరు ఆచరిస్తారన్నారు. ఫ్లెక్స్ ఫ్రీ సిటీ కోసం తమ ఫోటోలతో ఫ్లెక్సులు ఫ్లెక్స్ బోర్డులు కట్టవద్దని సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే కాకినాడ ఎంపి ప్రకటన చేయాలని కోరారు. కలెక్టర్ ఉత్తర్వులకు విరుద్ధంగా ఎవరైనా ఫ్లెక్స్ కడితే వెంటనే తొలగించి జరిమానా వసూలు చేసే అధికారం వినియో గించాలన్న ఆదేశాలు ఇవ్వాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జూనియర్ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - జగ్గంపేట : ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గేమ్స్‌కు జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి అండర్ 19 సెలెక్షన్స్‌ను కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ ఎంపికలో ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీనివాసరావు బుధవారం మీడియాకు తెలిపారు. వీరిలో పి.భవాని, కే జయరాజు శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయరన్నారు. అదే విధంగా కేవి సుబ్రహ్మణ్యం రాష్ట్ర స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - పెద్దాపురం : జాతిపతి మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగ తాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ పార్క్‌లోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ కెవి పద్మావతి, కౌన్సిలర్లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతియుత మార్గదర్శకాలను ప్రజలంతా అనుసరించాలన్నారు. ఆయన ఆశయాలకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా పార్కులో చీపురుపట్టి ఊడ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విడదాసరి రాజా, వెంకటలక్ష్మి, రాజబాబు, కో-ఆప్షన్ సభ్యులు గంగ పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధికి ఘన నివాళులు

విశాలాంధ్ర - సీతానగరం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని గ్రామ సచివాలయలలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కె రమేష్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి రామ్ ప్రసాద్, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ముఖ్య అతిధులుగా మహాత్మ గాంధీకి నివాళులు అర్పించారు. దీనిలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అనుసరించిన హహింస, సత్య, శాంతి మార్గాలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నగదు గల్లంతు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో నగదు గల్లంతు. మండలంలో వెదుళ్ళపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులు తిరిగి చెల్లించిన రుణాల గల్లంతు అయ్యాయి. దీనిలో ముఖ్య కార్య నిర్వహం అధికారి సురేంద్ర రైతులు చెల్లించిన రుణాలను బ్యాంకుకు చెక్కించక పోవడంతో రైతులు తిరిగి రుణాలను పొందే హరహత కోల్పోవడంతో ఈ ఉదాతం బయటకు వచ్చింది. ఈ గొల్మాల్ లో రైతులు తీసుకున్న రుణాల్లో 10 శాతం షేర్ క్యాపిటల్ గా ఉంచుతారు. ఈ షేర్ క్యాపిటల్ లో కూడా నగదును వాడుకున్నారు అని వాదనలు వినబడుతున్నాయి. గల్లంతు ఆయినా మొత్తం సుమారు 56 లక్షల రూపాయలు అని ప్రాథమికంగా నిర్ధారించారు. దీనిపై డిసిసిబి బ్యాంక్ మేనేజర్ క్రాంతి కృష్ణ ను వివరణ కోరగా 56 లక్షలు గల్లంతు అవడం వాస్తవం అని అన్నారు. ఈ విషయం రికార్డుల తనిఖీలో బయట పడింది అని అన్నారు. ఈ విషయాన్ని పై అధికారులు దృష్టికి తీసుకొని వెళ్ళమని అన్నారు. దీనిపై త్వరలోనే రికవరీ టీమ్ వేసే అవకాశం ఉంది అని అన్నారు. ఏది ఏమైనా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

వాలీ బాల్ పోటీలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - రాజానగరం : తమ విద్యాసంస్థల్లో నేడు జరగనున్న సిబిఎస్ఈ క్లస్టర్ వాలీ బాల్ పోటీలకు సర్వం సిద్ధం చేశామని శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ సిహెచ్.విజయ్ ప్రకాష్ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో నాలుగు రోజులు పాటు జరగనున్న రాష్ట్ర స్థాయి సిబిఎస్ఈ క్లస్టర్ - %ఎ%11 పోటీలకి సంబంధించి పత్రిక ప్రకటనను బుదవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ నెల 3వ తేదీ నుండి 6 వ తేదీ వరకు సిబిఎస్ఈ క్లస్టర్ పేరిట వాలీ బాల్ పోటీలకు అన్ని రకాల సదుపాయాలతో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.పోటీలకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న సిబిఎస్ఈ కి చెందిన 110 పాఠశాలలు నుండి 1400 పైగా క్రీడాకారులు,150 పైగా కోచేస్, మేనేజర్లు పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీలకు "రిఫరీస్"గా వ్యవహరించుటకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి 30 మంది ,ఈ పోటీలను పర్యవేక్షణ కోసం సిబిఎస్ఈ ఢిల్లీ నుండి అబ్జర్వర్ వస్తున్నట్లు చెప్పారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

గ్రామస్వరాజ్యానికి పాటుపడాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-భీమవరం: పూజ్య బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి మనమంతా నిరంతరం పాటుపడాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పూజ్య బాపూజీ విగ్రహానికి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ ఆశయానికి అనుగుణంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో మన చుట్టూవున్న పరిసరాలను అంతే శుభ్రంగా ఉంచాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. పచ్చదనం వల్లే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి.శివనారాయణ రెడ్డి, డ్వామా పిడి కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాతా రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా కలెక్టరేటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఉంగుటూరులో కొండ్రెడ్డి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గాంధీ విగ్రహానికి

ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే ధర్మరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులు తల్లప్రగడ నరసింహ శర్మ వారసులకు, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు మిత్ర బృందానికి ఎమ్మెల్యే ధర్మరాజు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ శ్రీలక్ష్మి, సర్పంచ్ బందారు సింధు మధుబాబు, పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి రాజ్ మనోజ్ పూలమాల వేసి నివాళులర్పించారు. మండలములో అన్ని గ్రామాల్లో గాంధీ జయంతి ఘనంగా జరిగింది.

తాడేపల్లిగూడెంలో : మహాత్మా గాంధీ ఆశయాలు, ఆయన శాంతియుత పోరాటాలు స్ఫూర్తిగా కార్మికులు నడుచుకోవాలని పలువురు పేర్కొన్నారు. స్థానిక సిపాయి పేట, భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో, యూనియన్ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్ అధ్యక్షతన, 155 వ గాంధీ జయంతి వేడుకలు

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా యూనియన్ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్మికులందరూ, పోస్టాఫీసు ద్వారా అందిస్తున్న ప్రమాద పరిహార భీమా తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వారిపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులకు భరోసా గా ఉండాలని కోరారు. ఏఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షులు ఓ వి రాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ శాంతియుతంగా పోరాటం చేసి స్వాతంత్ర ఫలాలను భారతీయులకు అందించారన్నారు. మహాత్మాగాంధీ సంకల్పాని, మహాత్మాగాంధీ ని ఆదర్శముగా తీసుకొని, శాంతియుతంగా మన హక్కులు సాధించాలని తెలియజేసారు. పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జీవన విధానాని అందరూ ఆదర్శప్రాయం తీసుకోవాలన్నారు., ఇసుక లభ్యత లేక, కార్మికులు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడపాటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, అంకం భాస్కరరావు, మెండెం జేమ్స్ , చల్లా శ్రీనివాస్, కాకర్ల రాంబాబు, రౌతు శ్రీనివాస్, రామిశెట్టి నాగు, గంటా శ్రీనివాస్, ఉమా నాగ శంకర్, రాజు, బందారు నాగు తదితరులు పాల్గొన్నారు

లింగపాలెంలో: గాంధీ జయంతి వేడుకలను లింగపాలెం మండలంలో ఘనంగా జరిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నజీమ్, రెవిన్యూ సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం

ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోవాణి, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకన్న, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, కార్యదర్శులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. పరిశుభ్రతపై తీసుకోవలసిన చర్యలను అధికారులు ప్రతి పంచాయతీలో జరిగిన గ్రామసభలో పాల్గొని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణాధికారి రత్నకుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో గాంధీ జయంతి వేడుకలను టిడిపి, బిజెపి, జనసేన, వైసీపి నాయకులు వేరువేరుగా నిర్వహించి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో : జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను బుధవారం కామవరపుకోట మండలంలో ఘనంగా నిర్వహించారు. పాతూరులో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, కామవరపుకోట పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అనూష భాగ్యరాజ్, రామన్నపాలెం పంచాయతీ వద్ద సర్పంచ్ రాయంకుల తులసి, ఆడమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద

సర్పంచ్ గూడపాటి కేశవరావు, తడికలపూడి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పి చెన్నారావు, కామవరపుకోట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం మల్లేశ్వర రావు, కామవరపుకోట చౌతన సెంటర్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సిద్ధాంతాలకనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. అనంతరం ఆయా పంచాయతీల్లోని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ వల్లి, చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జుజ్జూరు బాబ్జి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: సత్యం, అహింస, సత్యాగ్రహం ఆయుధంగా దేశ స్వాతంత్ర్య సముపార్జనలో కీలకంగా వ్యవహరించిన గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. గాంధీజీ జయంతి పురస్కరించుకుని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం సెంటర్లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను, ఆలోచనలను ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు అనుసరిస్తున్నాయని గుర్తు చేశారు. స్వాతంత్రోద్యమం కాలంలో గాంధీజీ వ్యవసాయ రంగం తరువాత చేనేతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని స్వాతంత్ర్యోద్యమంలో చేనేత వస్త్రాల తయారీ ఒక ఆయుధం ఉపయోగించారన్నారు. విదేశీ వస్త్రాలు బహిష్కరించి ఖద్దరు వస్త్రాలకు దేశ వ్యాప్తంగా ప్రచారం కల్పించి స్వయంగా ఆయనే చేనేతకు ఒడికారని కోనాల పేర్కొన్నారు. నేడు నల్ల పాలకులు చేనేతకు ఉరి తాళ్ళు బిగిస్తున్నారని, నేతన్నలకు విద్యుత్ రాయితీ, సబ్సిడీలు ఇచ్చి, జీఎస్టీ తొలగించి మార్కెటింగ్ కల్పించి దేశ వ్యాప్తంగా ఉన్న 34 లక్షల చేనేత కుటుంబాలను ఆదుకోవాలని కోనాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, తిరుమాని కామేశ్వరరావు, నాగిడి శాంతమూర్తి, ప్రజానాట్యమండలి నాయకుడు ఖాన్ భాషా, సామాజిక సేవకురాలు వంక శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కలరాయనగూడెంలో భూవివాదం

పోలీసుల జోక్యంతో వివాదం సర్దుబాటు

అటవీ సిబ్బంది ఫిర్యాదుతో పదిమందిపై కేసు

విశాలాంధ్ర-లింగపాలెం: కలరాయన గూడెంలో మంగళవారం రాత్రి పొద్దు పోయాక అటవీ శాఖ సిబ్బందికి, స్థానికులకు వివాదం నెలకొంది. ఇది ఉద్రిక్తతకుదారి తీసే పరిస్థితి నెలకొనడంతో జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర జోక్యంతో పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. వివాదం ముదురుతున్న సమయంలో చింతలపూడి సిఐ రవీంద్ర నాయక్, ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న, పోలీస్

సిబ్బంది గ్రామానికి తరలి వెళ్లారు. గ్రామంలో కొన్నేళ్లగా స్థానికులకు, అటవీ శాఖకు మధ్య వివాదం జరుగుతుంది. అటవీ శాఖకు చెందిన భూమిని ఆక్రమించుకొని స్థానికులు కొందరు సాగు చేసుకోవటం అన్యాయమని అటువై శాఖ అధికారులు అంటున్నారు. ఈ భూమి అటవీ శాఖకు సంబంధించినది కాదని స్థానికులు అంటున్నారు. దీనిపై వివాదం జరుగుతూ ఉంది. అటవిశాఖకు చెందిన సిబ్బంది మంగళవారం రాత్రి పొద్దు పోయాక వివాదంలో ఉన్న ఈభూమిలోకి వెళ్లి సాగులో ఉంటున్న వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వివాదం రాజుకుంది. రాత్రి సమయంలో భూముల్లోకి రావటం ఏంటంటూ కొందరు స్థానికులు ఎదురు తిరిగారు. దీంతో సాగులో ఉన్న అనేకమందికి అటువిశాఖ సిబ్బందికి మధ్య వివాదం చోటు చేసుకుంది. ఇది ఉద్రిక్తతకు దారి తీస్తున్న సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. దీనికి సంబంధించి గ్రామానికి చెందిన పదిమంది తమపై దాడికి పాల్పడ్డారని అటవీ శాఖ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం డీఎస్పీ స్వయంగా గ్రామంలోని పరిస్థితులపై దర్యాప్తు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈయనతో పాటు సీఐ, ఎస్సై ఉన్నారు.

పారిశుధ్య సిబ్బందికి సత్కారం

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: మహాత్మా గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని, కైండ్‌నెస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసి బస్ కాంప్లెక్స్‌లో పనిచేస్తున్న క్లీనింగ్ సిబ్బందిని సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ గట్టిం ప్రవీణ్ కృష్ణ మాట్లాడుతూ, స్వచ్ఛతకు పెద్ద పీట వేసిన మహాత్మా గాంధీ ఆశయాలను స్మరించుకుంటూ, క్లీనింగ్ సిబ్బంది సమాజంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. వారి

కృషిని గుర్తించడంలో లయన్స్ క్లబ్ సదా ముందుంటుందని పేర్కొన్నారు. డిపో మేనేజర్ వై.ఎస్.న్ మూర్తి మాట్లాడుతూ సిబ్బందిని సన్మానించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్, తాడేపల్లిగూడెం కైండ్‌నెస్ ను అభినందించారు. ఈ సందర్భంగా సిబ్బందికి చిరు సత్కారం. స్వచ్ఛత కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, ఆర్టీసీ అధికారులు డిపో మేనేజర్ వై.స.న్ మూర్తి ,సి.ఐ సుధా రాణి, క్లబ్ సెక్రటరీ లయన్ పి వెంకన్న బాబు, క్లబ్ డైరెక్టర్ లయన్ కరిబండి రామకృష్ణ, అసోసియేట్ మెంబెర్ లయన్ టి పాండురంగారావు, మెంబెర్ లయన్ బి.అరుణ, కంట్రోలర్ రాజు, డిపో స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజానికి తాము అందిస్తున్న సేవలను గుర్తించి సత్కరించడం పట్ల క్లీనింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి రోడ్డు

విశాలాంధ్ర - ఉంగుటూరు: ఆర్య వైశ్య, కృష్ణ దేవరాయ సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా వెజ్జు సుబ్బారావు తన సొంత నిధులతో ఉంగుటూరు మండలం కైకరంలో అంగన్వాడి కేంద్రం వద్ద మెటల్ రోడ్ వేయించారు. పర్యావరణ పరిరక్షణ కోసం సీడ్ బాల్స్ పంచడం

జరిగింది అరుంధతి కాలనీ లో నూతనంగానిర్మించిబడుతున్న చర్చి కి వెజ్జు సుబ్బారావు రూ. 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా దాత సుబ్బారావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో వెజ్జు సుబ్బారావు, కోన శ్రీనివాసరావు, కోన హనుమాన్, గంటా రాము, గుత్తికొండ రాంప్రసాద్, కొత్తపల్లి అప్పలనాయుడు, బూరపు హరి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎంపి పురందేశ్వరి

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలసి బుదవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ఈవో ఎన్‌విఎస్ఎన్ మూర్తి, ధర్మకర్తలిమండలి సభ్యులు సూరానేని నివృతరావు స్వాగతం పలికారు. ప్రదక్షిణలు అనంతరం

అంతరాలయం ద్వారా శ్రీస్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ముఖమండపంలో ఆలయ వేదపండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జవహర్, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యన్నారాయణ, మొగతడకల శ్రీనివాసరావు, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, యిమ్మడి రత్నాజి, మటపర్తి బద్రి, జనసేన నాయకులు దొడ్డికర్ల సువర్ణరాజు, చిలుకూరి ఫణికుమార్, అంజిబాబు, బిజెపి నాయకులు మైలు శ్రీనివాసరావు, మెట్టపల్లి మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను నెరవేరుస్తాం

విశాలాంధ్ర -భీమవరం: గాంధీజీ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీ పదేళ్ల పాలనకు చరమగీతం పాడాలని భీమవరం ఏరియా సిపిఐ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు అన్నారు. సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ సెంటర్ లోని గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ గాంధీ ఆశయాలను పాలకులు తుంగలో

తొక్కుతున్నారని, గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం సిద్ధించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య, లౌకికవాద పరిరక్షణ సిపిఐకే సాధ్యమని గాంధీజీ ఆశయాలను నెరవేరుస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడిశెట్టి లక్ష్మీపతి, వై.వి.ఆనంద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి న్యూటన్, పాలా త్రిమూర్తులు, ప్రభు తదితరులు పాల్గొన్నారు

కొయ్యలగూడెంలో: భారతదేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బ్రిటిష్ సామ్రాజ్యంపై, అనేక పోరాటాలు చేసి, గడగడలాడించి స్వాతంత్రం సాధించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని మానవతా శాఖ అధ్యక్షులు మాటూరు సుధీర్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యల గూడెం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి మానవతా సంస్థ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెల్ల

దొరలపై గాంధీజీ పోరాటం చేసిన ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, సంస్థ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి. సాయి కృష్ణ, ముప్పనపల్లి. వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో: నేటియువత సమాజంలో గాంధీజీ ఆశయాలు అలవర్చుకోవాలని ఎంపీడీవో పి మల్లేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం సమపార్జనలో గాంధీజీ పాత్ర అనిర్వచనీయం అసమానమని కొనియాడారు. నేటి యువతీ, యువకులు గ్రామ

స్వరాజ్యాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో కార్యాలయలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంపీడీవో తో పాటు ఏవో రమణబాబు, ఇఓపిఆర్డి దూలం లక్ష్మీనారాయణ , జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, గాంధీజీ , స్వామివివేకానంద విగ్రహాల దాత ఏఎస్ఆర్కెఎల్ ప్రసాద్ , కోరుకొల్లు పిఎసిఎస్ మాజీ చైర్మన్ సిహెచ్ సోమేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొయ్యలగూడెం శాఖ గ్రంథాలయంలో : స్థానిక శాఖ గ్రంథాలయంలో స్వాతంత్ర సమరయోధులు , జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి ని విద్యార్థుల మధ్య గ్రంథ పాలకురాలు యు. రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గుజరాత్ రాష్ట్రంలో పోరు బందర్ గ్రామంలో కరంచంద్ గాంధీ, పుతలీ భాయ్ దంపతులకు 1869 అక్టోబర్ రెండవ తేదీన జన్మించారని, 1921 నాటికి జాతీయస్థాయిలో తిరుగులేని నాయకుడు అయ్యారని, సహాయ

నిరాకరణ ఉద్యమం అనే నినాదంతో, కాంగ్రెస్ సంస్థను కదిలించారని , భారతీయుల అందరి హృదయాలలో అమరుడై వెలుగొందుతున్న మహనీయుని, ఈరోజు మన అందరం స్మరించుకోవడం అదృష్టంగా భావించాలని విద్యార్థులకు సూచించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనతో దేశ ప్రగతి

విశాలాంధ్ర -ద్వారకాతిరుమల : మహిళా సాధికారత విషయంలో మహాత్ముని ఆలోచనలు ఎంతో గొప్పగా ఉండేవని మహిళల ఆర్థిక స్వావలంబనతోనే దేశ ప్రగతి సాధ్యమని రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి అన్నారు. మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకల్లో భాగంగా బుదవారం స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలసి ఎంపి పురందేశ్వరి ద్వారకాతిరుమల ఎంపిడివో కార్యాలయంలోని మహాత్మాగాంధీ విగహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డ్వాక్రాసంఘ మహిళలకు స్త్రీనిధికి చెందిన 19కోట్ల రూపాయల చెక్కును మహిలలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళాసాధికారతకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా

ఉందన్నారు. మహాత్మాగాంధీజీ విశ్వసించిన విధంగా ఒక స్త్రీ నిజంగా రాత్రిపూట రోడ్డుపై స్వేచ్ఛగా నడవగలిగితేనే నిజమైన స్వాతంత్ర్యంగా అభివర్ణించారన్నారు. గ్రామీణాభివృద్ధికి పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ చెప్పారని దీనికి అనుగుణంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీపథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి ఉపాది కల్పిస్తుందన్నారు. కేంద్రలో, రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడటం రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. గతంలో వచ్చిన వరదలకు కేంద్రప్రభుత్వం తక్షణసాయం క్రింద 1400కోట్లు రూపాయలు మంజూరు చేయడం అబినందనీయమన్నారు.

అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. 94 లక్షలు విలువ గలఎన్ఆర్ఈజిఎస్ నిదులతో స్థానిక పోలీస్‌స్టేషన్‌రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేయడానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కె.జవహర్, తహశిల్దార్ సుబ్బారావు, ఇన్‌చార్జ్ ఎంపిడివో సుబ్బరాయన్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ డి.సువర్ణరాజు, మొగతడకల శ్రీనివాసరావు, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, యిమ్మడి వెంకటరత్నం, బద్రి, బిజేపీ నాయకులు మైలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐటీయుసి జిల్లా కార్యాలయంలో ఏలూరు నగర యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు జనరల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని, మెడికల్ లీవ్ బిల్లులు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ అయిన అనంతరం కార్మికులకు చేయాల్సిన ప్రయోజనాలన్నీ తక్షణము చెల్లించాలని కోరారు. ఆప్కాస్ ఔట్సోర్సింగ్ కార్మికులకు బకాయి ఉన్న ఫిబ్రవరి నెల హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ సభ్యత్వాలు తక్షణం ఇవ్వాలని, రాష్ట్ర యూనియన్ సహాయ నిధి కింద నగదు సభ్యులు ఇవ్వాలన్నారు. ఈ నెలలో జిల్లా జనరల్ బాడీ ఏలూరు నగరంలో జరుపుకోవాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలోయలగాడ శివకుమార్, కాకాని సుబ్బారావు, అంత రాజ్ కిరణ్, శరంశెట్టి సురేష్, అంత రాజ్ లీలా ప్రసాద్, కటారి రత్నం, పొన్నాడ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : ప్రైవేటు విద్యాసంస్థలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో

బుధవారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు. దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించిన కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఇంకా బడులను నిర్వహిస్తున్నాయన్నారు. ప్రవేట్ పాఠశాలల విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో మండల నాయకులు కారం కిషోర్, పసుపులేటి రాజా, తెల్లం రాము, బాబీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర- ఉంగుటూరు : పారిశుధ్య కార్మికులు సేవలు వెలకట్టలేని వని ఉంగుటూరు ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ అన్నారు. బుధవారం ఉంగుటూరులో సర్పంచ్ బందారు సింధు అధ్యక్షతన గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛత

దివాస్ - ఉపాధి హామి పథకం ప్లానింగ్ 2024-25 పై గ్రామ సభ జరిగింది. తొలుత ఎంపీడీవో గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు గంటా ఎంపీపీ శ్రీలక్ష్మి, సచివాలయం -2 కార్యదర్శి విజయ్, ఉప సర్పంచ్ పాతూరు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి సహాయం అందజేత

విశాలాంధ్ర-కామవరపుకోట: మండలంలోని వీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన మానుకొండ రత్తమ్మ కాలుకు గాయం కావడంతో కాలు తొలగించాలని వైద్యులు సూచించారు. వైద్య పరీక్షల నిమిత్తం దాతలు నుంచి సమకూర్చిన

రూ.4,401లను రత్తమ్మకు సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసినట్లు చైర్మన్ వీరమల్ల మధు తెలిపారు. రత్తమ్మ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని దాతలు తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు టీవీఎస్ రాజు, అమ్మ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పంతోనే స్వచ్ఛత సాధ్యం

విశాలాంధ్ర-ముసునూరు: ప్రజలు కూడా సంకల్పించుకుంటేనే గ్రామాలలో స్వచ్ఛత సాధ్యమవుతుందని ముసునూరు గ్రామ సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి అన్నారు. బుధవారం గాంధీ జయంతి, స్వచ్ఛతహి సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ముసునూరు సర్పంచ్ విజయలక్ష్మి అధ్యక్షతన చెత్త సేకరణ కేంద్రం

వద్ద ఏర్పాటు చేసిన సభలో గ్రామాలలో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను మండల అభివృద్ధి అధికారి జి.రాణి తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొండేటి బాబి, రెడ్డి కృష్ణ, టి.రంగారావు ఏఎన్ఎం పాప పాల్గొన్నారు .మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారులతో కలసి నాయకులు, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి, వారికి తగు సూచనలు సలహాలు అందించారు.

ఆలపాడు గ్రామంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - కైకలూరు: మండలంలోని ఆలపాడు గ్రామంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ గురించి ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసారు. వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భముగా కొల్లేటి కోట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

వైద్యులు బి.శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనిపై ప్రజలకు ఆశా వర్కర్లు ప్రత్యేక శ్రద్ధతో అవగాహన చెయ్యాలని కోరారు. అలాగే అందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు సూపరవైజర్స్, ఏ ఎన్ మ్స్ ఆశావర్కర్స్, ఎంపీటీసీ బాబులు, బండివిష్ణు, సర్పంచ్ కొప్పుల క్రిష్ణకుమరి, పంచాయతీ సెక్రటరి శ్రీమన్నారాయణ, బండి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ మార్గం అనుసరణీయం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయమని, నేటి యువత వారి స్ఫూర్తితో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకొని పాత బస్టాండ్ సెంటర్ బాంబే బేకరీ ఎదురుగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ రెండో తేదీన గాంధీజీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా పాటించే సాంప్రదాయం 2007 సంవత్సరం నుండి ప్రారంభమైందన్నారు. ఈ రోజున గాంధీజీ అహింసా సందేశాన్ని అందరికీ చేరవేయడంతో పాటు శాంతి, సహనం పెంపొందించుకోవాలన్న భావనను తెలియజేయాలని ఐక్యరాజ్యసమితి కూడా తీర్మానించడం జరిగిందన్నారు. గాంధీజీ ఆలోచనలు, భావనలు సిద్ధాంతాలు ఎందరికో స్ఫూర్తిగా నిలిచాయన్నారు. నేటి యువత కూడా వారి బాటలో అడుగులు వేస్తూ దేశ ప్రగతికి తోడ్పాటు నివ్వాలన్నారు. అహింస అనే ఆయుధంతో సహాయ నిరాకరణ సత్యాగ్రహం వంటి పోరాటలు చేసి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరు ఆ మహనుభావుల త్యాగాలను గుర్తుంచుకుని సరైన మార్గంలో దేశం ముందుకు నడవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నోడల్ అధికారి మరియు ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ బి.నాగేశ్వరరావు, తాహసిల్దార్ రావి రాంబాబు, పంచాయతీరాజ్ డి.ఈలు పి. శ్రీనివాసరాజు, జీవీఎస్ఎస్ స్వామి నాయుడు, వీఆర్వో ఏ.చైతన్య , వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్. దుర్గాభవాని, ప్లానింగ్ సెక్రటరీ ఎం. శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పుట్టా మహేష్ కార్యాలయంలో : జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తొలుత గాంధీజీ,లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు.స్వచ్ఛా హి సేవలో భాగంగా ఎంపీ కార్యాలయ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కాట్రు బాలకృష్ణ (బాలు),నందిగం సీతారామ తిలక్ (బాబి),వేగుంట శ్రీరామ్ (బాలు),వీర్ల ప్రతాప్, నందిగం రవిచంద్రలు మాట్లాడుతూ యువత మహాత్మా గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని అహింస,గ్రామ స్వరాజ్యం, పరమత సహనం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపి కార్యాలయ సిబ్బంది,స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: గాంధీ జయంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం తహసీల్దార్చల్లన్న దొర ఆధ్వర్యంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది కలిసి, కార్యాలయం చుట్టూ ఉన్న ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

ఈ సందర్భంగా తహసీల్దార్మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం కోసం వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఎంతో అవసరం ముందుగా కార్యాలయంలోని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలని, పలు సూచనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మణి దివ్య, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలందరూ ఐక్యతతో మెలగాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె సూర్యనారాయణ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.

గణపవరం మండలం సరిపల్లి గ్రామంలో సర్పంచ్ చనుమూరి లక్ష్మీ భవాని అధ్యక్షతన స్వచ్ఛతాహి సేవ గ్రామసభ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్రొవ్విడి కృష్ణ సాయి, పంచాయతీ కార్యదర్శి దైవాల రామాంజనేయులు, శ్రీనివాస రావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్. విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర -భీమవరం: విజయవాడ వరద బాధితులకు ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రు.5116 నగదును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కలెక్టరేట్ లో అంద చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ పాకెట్ మనీ వరద బాధితులకు ఇవ్వడం ప్రశంసనీయని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ పి.అరవింద్ స్వామి, పి.అమూల్యరావు, డి.రాజు, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కళ్ళచెరువులో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కామవరపుకోట: కామవరపుకోట మండలం కళ్ళచెరువు హై స్కూల్ వద్ద బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగానంద పరమహంస కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు ఎస్ఆర్ఆర్ యర్రంరాజు ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన 156 మంది రోగులకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వీరిలో ఆపరేషన్ అవసరముకు 16 మందిని గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు చేయించుటకు పంపించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని శిబిరం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చెలికాని కిరణ్, కార్యదర్శి బాలవర్తి రాజు, కోశాధికారి పాటిమళ్ళ సుబ్బారావు, శర్మ, మండల బిజెపి అధ్యక్షులు ఒంటెద్దు ఏసు వరప్రసాద్, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గన్నమని. రత్నాజీ ,ఇళ్ళ. రాయుడు పేర్కొన్నారు. మండలంలో మంగపతి దేవి పేట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పిలుపుమేరకు స్వచ్ఛహిత సేవలో భాగంగా టిడిపి, జనసేన గ్రామ పార్టీల ఆర్థిక సహాయంతో, ఇటీవల అనారోగ్యానికి గురైన ముగ్గురు వ్యక్తుల కు ఒక్కొక్కరికి 75 కేజీల బియ్యం, 6000 రూపాయల నగదు, అందజేశారు.

మతోన్మాద వ్యతిరేక పోరాటమే మహాత్మునికి అసలైన నివాళి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే గాంధీ మహాత్మునికి మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ పేర్కొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.గాంధీ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశం మొత్తం స్వాతంత్ర కాంక్ష రగిలించడానికి అహింసను ఆయు ధంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీ మతోన్మాదానికి, మతతత్వానికి వ్యతిరేకంగా హరిజన ఆలయ ప్రవేశం, అంటరానితనం, వివక్షత లపై అలుపెరగని పోరాటం చేశారని మనమంతా మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ చెప్పింది చేసి,చేసేది మాత్రమే చెప్పే అరుదైన నాయకుల్లో మహాత్మా గాంధీ ఒకరని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం క్విట్ ఇండియా,ఉప్పు సత్యాగ్రహం లాంటి పోరాటాల ద్వారా ప్రజలందరినీ ఐక్యం చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఆయన మతోన్మాద శక్తుల చేతిలో హత్య చేయబడడం బాధాకర మని విచారం వ్యక్తం చేశారు.దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు విస్తృతంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిర,కౌన్సిల్ సభ్యులు కొల్లూరు సుధారాణి,నాగం అచ్యుత్,ఉప్పులూరు లక్ష్మీ, భవాని, గొర్లి స్వాతి, శాయన అభిలాష్ కుమార్,దొడ్డి నాగేశ్వరరావు,జిజ్జువరపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించాలి

వామపక్ష కార్మిక సంఘాలు

విశాలాంధ్ర-ఏలూరు: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరించే ప్రయత్నాలను ఉపసంహరించాలని వామపక్ష కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పట్ల కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక వసంత మహల్ సెంటర్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు.స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 2వ రోజు ఈ ఉద్యమంలో దీక్ష చేపట్టారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని, విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించాలని,సెయిల్ లో విలీనం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించా లని పెద్ద పెట్టున నినదించారు.దీక్షల్లో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శులు కే. బుచ్చిబాబు,డీఎన్ వీడి ప్రసాద్, కే.బుచ్చిబాబు, బి.వెంకటరావుల ఆధ్వర్యంలో ఎర్రని దండలు ధరించి దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె. కృష్ణమాచార్యులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఇఫ్టు నాయకులు రాంబాబు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ ప్లాంట్ ను నిర్వీర్యం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు.గత మూడేళ్లుగా స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయాలని మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నం చేసిందని,కానీ రాష్ట్ర ప్రజానీకం మద్దతుతో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారని ఫలితంగా ప్రభుత్వం వెనకడుగు వేసిందన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పథకం ప్రకారం స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సంవత్సరానికి 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారన్నారు. ఫలితంగా రోజుకి రూ.10 కోట్లకు పైగా నష్టం వస్తుందన్నారు. నష్టాలు వస్తున్నాయనే పేరుతో 4000 మంది కాంట్రాక్ట్ కార్మికులు తొలగించేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 32 మంది ఆంధ్రుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వారికి కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా కుట్రలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు బండి వెంకటేశ్వరరావు, కే. శ్రీనివాస్ మాట్లా డుతూ లక్ష మంది కార్మికులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి చూపిస్తూ,మూడు లక్షల కోట్ల సంపద కలిగిన స్టీల్ ప్లాంట్ ను ప్రవేటు వారిని కట్టబెట్టాలని చూస్తే రాష్ట్రంలో ఉన్న రైతులు కార్మికులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శులు చాట్ల పుల్లారావు, తొర్లపాటి బాబు, ఏలూరు ఏరియా కార్యదర్శి అప్పలరాజు,ఏఐటీయూసీ నాయకులు పుప్పాల కన్నబాబు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రి శ్రీనివాస్, కె.అప్పారావు,డి. లక్ష్మణమూర్తి, కడుపు కన్నయ్య,చేపల్లి శ్రీనివాస్ , బళ్ళ కనక దుర్గారావు, ఐఎఫ్టియు నాయకులు కాకర్ల శ్రీను, రాఘవ,పి.గంగరాజు, తారక్, ఎస్.నాగేశ్వరరావు, ఏం.రాము, టి.శ్రీను, సిఐటియు నాయకులు బి.సోమయ్య, వివిఎన్ ప్రసాద్, జె.గోపి, జాన్ బాబు, టి.పి.ఆర్ దొర, పి. హైమావతి, అరుణ కుమారి,మొహిద్దిన్, కుమార్ తదితరులు నాయకత్వం వహించారు.

ఘనంగా స్వచ్ఛత హీ సేవా

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: భారతదేశ చిత్రపటంలో ఏలూరు స్వచ్ఛ జిల్లాగా ముందుంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకాంక్షించారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హీ సేవా ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పాల్గొన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో జిల్లాలో స్వచ్ఛత హీ సేవా కార్యకమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టికృషితో ఈ కార్యక్రమ నిర్వహణలో జిల్లా ముందువరసలో నిలబడటం అభినందనీయమన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయాలని దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మెరుగైన పారిశుధ్యానికి ప్రజలు తోడ్పాటునందాలని కోరారు.ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ 15 రోజులు పాటు జిల్లా అంతటా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్ఫూర్తితో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్నిఏలూరు జిల్లాను రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిపారన్నారు. .కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జాహాన్, రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిపివో శ్రీనివాస విశ్వనాథ్, మున్సిపల్ కమీషనరు ఎన్. భానూప్రతాప్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, డిఎస్ డిఓ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎల్ డియం నీలాద్రి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-భీమవరం: రక్తదాతలను ప్రోత్సహించి జిల్లా బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు పెంచాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. బుధవారం భీమవరం మండలం రాయలంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయం, కపొనెంటు బ్లడ్ బ్యాంకు కేంద్రాన్ని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ సహకారంతో సమకూర్చుకున్న రూ.2 కోట్ల విలువ గలిగిన యంత్రాలను, పరికరాలను, మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టరు పరిశీలించారు.

నేషనల్ సెంట్రల్ డ్రగ్ అథారిటీ న్యూఢిల్లీ వారి నుండి బ్లడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు లైసెన్స్ ను మంజూరు చేయటం జరిగిందని, జిల్లా కలెక్టరుకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ తెలిపారు. యంత్రాలను, పరికరాలు పనిచేసే విధానాన్ని తెలుసుకుని జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రక్త దాతలను ప్రోత్సహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కృత్రిమంగా రక్తాన్ని తయారు చేయలేమని, దాతలు నుండి మాత్రమే రక్తాన్ని సేకరించగలమని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.సాధ్యమైనంత తొందరలో బ్లడ్ బ్యాంకు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంలో తహశీల్దారు రావి రాంబాబు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా.యం.శివరామ భద్రిరాజు, కోశాధికారి కె.తిరుపతి రాజు,యంసి సభ్యులు కె. రఘు సీతా రామ కృష్ణంరాజు, సి.హెచ్.వి.ఫణి, కె.రామకృష్ణంరాజు,సీనియర్ కో-ఆర్డినేటరు యస్.మల్లేశ్వర రావు,సీనియర్ లైఫ్ మెంబర్ గోపిశెట్టి కృష్ణారావు,రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, తదితరులు వున్నారు.

ఖైదీలు పరివర్తన చెంది సక్రమ మార్గంలో నడవాలి : ఎస్పీ కిషోర్ వెల్లడి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జైలు జీవితం అనుభవిస్తున్న సమయంలో పరివర్తన చెంది విడుదలైన తర్వాత సక్రమ మార్గంలో జీవించి అందరి మన్ననలు పొందాలని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆకాంక్షిం చారు. బుధవారం ఏలూరులోని జిల్లా

సందర్శించిన ఎస్పీ దంపతులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ ఆవేశంలో గానీ, చెడు వ్యసనాల వలన గాని నేరాలకు అలవాటు పడిన వారు గాంధీ చరిత్ర చదివి పరివర్తన చెందాలని సూచించారు. గాంధీ చరిత్ర ఎప్పుడు చదివిన నిరంతరం అనేక విషయాలను గ్రహించవచ్చని చెప్పారు. గాంధీని ఆఫ్రికా దేశములో జాతి అహంకారంపై శాంతియుతంగా పోరాటం చేసిన విధానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, 200 సంవత్సరాల పాటు ఏక చక్రాధిపత్యంగా బ్రిటిష్ పాలకులు మన భారతదేశాన్ని పరిపాలించగా వారిని శాంతి యుతంగా పోరాటం చేసి స్వాతంత్రం సాధించారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఖైదీల సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. స్పెషల్ సెషన్స్ జ్యుడిషియల్ జడ్జ్, ఫోక్సో యాక్ట్ ఎస్. ఉమా సునంద, సెకండ్ అదనపు జడ్జ్ మంగతాయారు, జిల్లా న్యాయ సేవాసాదికార సంస్థ సెక్రెటరీ కె.రత్న ప్రసాద్, జిల్లా కారాగార కేంద్రం సూపరింటెండెంట్ సిహెచ్ఆర్వి.స్వామి, జైలర్ వస్ కె.వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర ఏలూరు: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పలువురు పారిశుధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులు నిత్యం సమాజానికి అందించే సేవలు వెలకట్టలేనివని స్వచ్ఛ భారత్ లో వారి పాత్ర విశిష్టమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు నీలపు సామ్రాజ్యం, బంగారు చిన్న సీతమ్మ, కనకం నాగశ్రీనివాసరావు, కె. దుర్గారావు, కె. కుమారి, బంగారు శంకర్రావు, బంగారు రాజు, బట్టు బసవరాజు, బట్టు నాగబాబు, బంటి నూకాలమ్మ, తోటకూరి ప్రదీప్ కుమార్, బొంతు సంజీవ్ కుమార్, చిన్న రామారావు, సేనాపతి పెద్దిరాజు, దాసు, మారుతీరావు, యం.భాస్కరరావు, బొల్లారపు రాఘవులు, ఆర్.మరియదాసు, కె.వెంకటేశ్వరరావు,వట్లూరు గ్రామ పంచాయితీకి చెందిన నవీన్ కుమార్,పిల్లా రవి,ఎస్. బాబారావు,పి. తంబీలను పూల మాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిపివో శ్రీనివాస విశ్వనాథ్, మున్సిపల్ కమీషనరు ఎన్. భానూప్రతాప్, సెట్ వెల్ సిఇఓ ప్రభాకర్, డిఎస్ డిఓ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

గాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు

కలెక్టరేట్‌లో జాతిపిత మహాత్మాగాంధీజీకి నివాళులు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.బుధవారం స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతి, భారత దేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఏలూరు కలెక్టరేట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి. పుష్పమణి లు కలిసి పూలమాలు, నూలు దండలు వేసి నివాళులర్పించారు.

అనంతరం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జిల్లా కలెక్టర్,జెడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్,డీఆర్వో ఇతర అధికారులు పూలమాలువేసి,పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు.ప్రధానంగా సత్యం,అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ పేర్కొన్నారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రివంటి మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మీ, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాలను అనుసరించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : మనమంతా ఆ మహాత్ముని ఆదర్శాలను అనుసరిస్తూ శాంతి, సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు.బుధవారం పోలీస్ కార్యాలయంలో జరిగిన జాతిపితమహాత్మా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి, జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఎస్.పి., పోలీస్ సిబ్బంది ఘన నివాళులర్పిం చారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యం,అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని,ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ లాంటి ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారని,బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేలా కృషి చేశారన్నారు. ప్రపంచం చరిత్రలో మహోన్నత వ్యక్తిగా,భారత జాతిపితగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. బాపూజీ జీవితం,ఆయన ఆదర్శాలు సత్యం,అహింస, ధర్మ మార్గాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, మహాత్ముని నా బోధనలు, ఆదర్శాలు,జీవిత విలువలను అనుసరిస్తూ శాంతి,సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని, ఆయన కలలు కన్న దేశాన్ని రూపొందించడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి రెండో ప్రధానమంత్రి, భారతరత్న పొందిన లాల్ బహదూర్ శాస్త్రి ,భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారని, దేశ ఐక్యతను చాటిన మహనీయుడు,జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో ప్రజలలో చైతన్యం నింపిన వ్యక్తిని, నిరంతరం ప్రజల కోసం కష్టపడి, పేదవాళ్ల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడులో : మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నూజివీడులో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి క్యాంపు కార్యాలయంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జగదీష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాదులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు తన

కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వరరావు తన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించగా జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ బర్మా ఫణి బాబు తన కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు,పళ్ళు పంపిణీ చేశారు . ట్రిబుల్ ఐటీ లో డైరెక్టర్ అమరేంద్ర కుమార్ యూనివర్సిటీ ఉద్యోగులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గాంధీజీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

రైతు ఫీల్డ్ బుక్ ను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి ఏలూరు: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రచురించిన ఉద్యానవన పంటల పెంపకం-2024-25 ఆర్థిక సంవత్సరంలో సన్నచిన్నకారు రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ, ఆర్థిక ప్రోత్సాహంపై ప్రచురించిన రైతు ఫీల్డ్ బుక్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఉధ్యాన పంటలకు ప్రభుత్వం అందించు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆయిల్ ఫామ్ పంటకు ఉపాధిహామీ పథకం ద్వారా మొత్తం మూడు సంవత్సరాలకు కలిపి రూ. 55,770 లు ఉధ్యానశాఖ ద్వారా 60 మొక్కలకు సంబంధించి ఎరువులు, మొక్కలకు కలిపి మెటీరియల్ సబ్సిడీ ద్వారా రూ. 28,860 లు చెల్లించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి అరవపల్లి రాము, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిపివో శ్రీనివాస్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం.171176/2024/ఏ1 తేది: 01-10-2024

ఏలూరు నగరపాలక సంస్థలో విలీనము కాబడిన **వెంకటాపురం గ్రామ పంచాయితీ సందు 14వ డివిజన్‌లో** గల జరుగులమ్మ చెరువు విస్తీర్ణం **8.80** సెంట్లు. సదరు చెరువును మూడు (3) సంవత్సరముల కాలమునకు బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చుటకు గాను **10-10-2024** తేదీన ఉదయం **11.00** గం.లకు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణ యందు బహిరంగ వేలము నిర్వహించుటకు నోటీసు జారీ చేయడమైనది.

వ.నెం	వివరము	చెరువు పేరు	మొత్తము చెరువు	డిపాజిట్ మొత్తము	సాల్వెన్సీ
1.	వెంకటాపురం గ్రామ పంచాయతి	జరుగులమ్మ చెరువు	1	1,00,000/-	రూ.5,00,000/-

ఇతర వివరములకు ఆఫీసు పని వేళలలో అడిగి తెలుసుకొనగలరు. సంప్రదించవలసిన **ఫోన్ నెంబర్ : 7013187783.**

కమీషనర్, నగరపాలక సంస్థ, ఏలూరు